మినీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# ఫోటో

వి. రాజా రామమోహనరావు

వ్యక్తిగతమైందీ. అందులో మరీ బలమైంది కాకపోతే ఏ విషయమైనా సరే పూర్తి వివరాలతో గుర్తులేకుండా పోతున్న వేగంలో గడుస్తోంది బతుకు. నా విషయం కూడా దీనికి భిన్నంగా ఏం లేదు.

చాలా రోజుల క్రితం స్నేహితుడు చంద్రతో కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు జరిగింది యిది. సమాచారం ఎలా అందిందో గుర్తులేదు. ఎవరి ద్వారా ఎవరికి అందిందో గుర్తులేదు. నేను చంద్రతో అన్నానో, వాడే నాతో అన్నాడోకూడా గుర్తులేదు.... కానీ విషయం మాత్రం గుర్తుంది. కళ్ళతో చూడకపోయినా, విన్న సమాచారమే అయినా గుర్తుంది.

నగర జీవితం.... రోజు రోజుకీ పెరిగిపోతున్న యిరుకు.... అనేక రకాల వొత్తిడి ప్రతి మనిషి చుట్టూ కనిపించకుండానే పేరుకుపోతున్న కుళ్ళు విషం.... తెలిసీ తెలియకుండానే వాటికి కొంచం కొంచం బలి అవుతూ కొంచం కొంచంగా శవరూపం పొందుతున్న జన జీవితం.... యిలా వీటి గురించి మాట్లాడుకుంటూ... కనీసం కొన్నాళ్ళైనా ఏదో పల్లెకివెళ్ళి గడపాలన్న నగరపు రొమాంటిక్ కోరికకి లోనై ఆ తాలూకు వూహల్లో పడ్డాం....

మాటల్లోంచి మాట సాగి పల్లెల నగరాల పోలిక, రకరకాల యిబ్బందులు ... డబ్బు గొడవలు.... పేదరికం బాధల్లోకి వెళ్ళాం.

చెత్త కుండీల్లో పారేసిన ఎంగిలాకుల్లో మెతుకులు పోగేసుకు తినటం



**ఫుట్‌పాత్‌లమీద బతకటం. పేవ్‌మెంట్ మీద వొళ్ళమ్ముకోటం** నగరం పేదరిక రూపమైతే, వర్షాల్లేక, ఏళ్ళ తరబడి పంటల్లేక.... సరిగ్గా తాగటానికి నీరులేక రోగాలకి, ఆకలి వ్యాధులకి అల్లల్లాడే పేదబతుకు పల్లెల్లో.....

అనేకచోట్ల అనేక దారుణాలు.... ఆ కాలంలో చాలా పల్లెల్లో జరిగిన దారుణం.... చిన్న రైతులు, బక్క రైతులు తమకి తింటానికి తిండిలేక.. పొలం పనులకి అహర్నిశలు అవసర మయ్యే గొడ్డుగోదాకి నాలుగు గడ్డిపర కలు వెయ్యలేక తప్పని సరై.... తెచ్చి పెట్టుకున్న కసాయితనంతో వేల కొద్దీ గొడ్లని కసాయి వాళ్ళకి అయి దుకి పదికి అమ్మేసిన దారుణం........ తమతోపాటు బతికిన వో జీవిని...... ఒకపూట తిండికోసం అమ్మేసిన దారుణం........

మా యీ కబుర్లలోనే ఆ విషయం కూడా దొర్లింది... అది వో ఫొటో. ఆ ఫొటోకూడా వేలకొద్దీ జనాన్ని కరువు కాటకాల్ని, దారుణాన్ని చూపించేది కాదు.... కానీ వాటన్నింటి ప్రతి రూపం...

జ్యోతి




ఆ ఫోటోలో వున్నది వో అమ్మాయి వో అబ్బాయి...... వాళ్ళ వెనక అయిదారుగురు పెద్దలు....

ఆ అబ్బాయి పెళ్ళికొడుకు........ అమ్మాయి పెళ్ళికూతురు.... అదిపెళ్ళి ఫోటో.... జన జీవితంపట్ల ఆసక్తి వున్న ఎవరో ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోఅది.... ఎవరూ తీయించింది కాదు........

ఎంత లోభి అయినా పెళ్లి సమయంలో విచ్చలవిడిగా ఖర్చుపెట్టే సంప్రదాయం మనది.... ఆర్థికంగా వీలున్నంత వరకేకాదు. ఆ సమయంలో అందినంత వరకూ అప్పుచెయ్యటం సమంజసం అన్న పెళ్ళి ఆచారం మనది.... అలాంటి పెళ్ళి సమయం అది....

పెళ్ళికొడుక్కి వంటిమీద చొక్కా లేదు.... తలకో తువ్వాలు గుడ్డతప్ప..

పెళ్ళికూతురికి చీరా, జాకెట్టు వున్నాయి కానీ.... కుడిచేతి భుజం మీద పెద్ద చిరుగు.... సగం భుజం జాకెట్టు చిరుగులోంచి కనిపిస్తోంది....

## మదిలో మాట

మరణమా ! మరణమా ! రమ్మ
నీ ప్రశాంత వొడిలో పరుండనిమ్మ
ప్రాణమా ! ప్రాణమా ! పొమ్మ
పోషణా రహిత దేహము వీడి
భీషణ జీవన సంగ్రామంలో
చతుర్విధ సమస్యల శత్రుసైన్యం
ఈతి బాధల యీటెలు
బరువు బాధ్యతల బాకులు చేబూని
నిత్యావసర వస్తు గజదండుతో
చదువు సంధ్య. ఉద్యోగ సద్యోగ
రథబలంతో
ప్రభుత్వ తుచ్ఛవాగ్దానాల
అశ్వదళంతో
ఒక్కుమ్మడిగా దాడిచేసి ఒక్కనిజేసి
గాయము చేయని తావులేదు కాయముపై
గాలీ నీరూ కూడా
మందభాగ్యపు కదలితో మంతనమాడి
ఇనుప గజ్జెగట్టి వికృత హాసంతో
ప్రళయ తాండవం చేస్తున్నాయి.
రొట్టెముక్క లభ్యం
పద్మవ్యూహ ప్రవేశతుల్యం
క్షణక్షణ విలక్షణ సమస్యోద్భవ
లక్షితం
సగటు మానవుని జీవితం
బ్రతుకుపై ప్రేమ అంకురింపదు
ఆశల వూహలు అలసి సమసి
శరీరపు ప్రతి అణువూ
శాశ్వత విశ్రాంతి కోరుతుంది
సమస్త సమస్యా పరిష్కార
సాధనమా !
ఓ మరణమా ! మన్నించు హార్దిక
స్వాగతం.

**పొందుగల రత్నరాజు**



కొత్త గుడ్డలమాట అలావుంచి పెళ్ళి నాడే చిరుగుల్లేని పాతగుడ్డలేనా వేసుకోలేని పెళ్ళి అది...... ఆ పెళ్ళికూతురి మెడలో చిన్న పసుపుకొమ్మే తాళి బొట్టు.........

అయినా ఆ అమ్మాయి, ఆ అబ్బాయి కళ్ళల్లో ఆశ.... శరీర శ్రమ తప్ప వాళ్ళ జీవన వ్యాపారానికి మరేం పెట్టుబడిలేని వాళ్ళ చూపుల్లో ఆశ. ... జీవితంమీద........ కొత్తజీవితంమీద ఆశ........

అది ఆ ఫోటో........

చాలా అంకెలు, లెఖ్ఖలు.... అంచనాలూ చూపించలేని జీవితం వున్న ఫోటో........

★

జ్యోతి